నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 4, మే 2024 | 16 పేజీలు




## ప్రజల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

- ఎన్నికల విధుల్లో అధికారులు, పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- అధికారుల సమావేశంలో పరిశీలకుల సూచన



16లో...

# పట్టు బిగిస్తున్న పార్టీలు



ఈ నెల 6న ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రానున్న జేపీ నడ్డా

- బూతు స్థాయిలో ప్రచారంపై ఫోకస్
- ప్రచారంపై నజర్ పెంచిన అధికారులు
- ఇక ప్రచారానికి 8 రోజులు మాత్రమే
- దూకుడు పెంచిన రాజకీయ పక్షాలు



**ప్రభాతవార్త, సూర్యాపేట:** ఎన్నికల ప్రచారానిక సమయం దగ్గర పడుతుండడంతో వివిధ రాజకీయ పక్షాలు ప్రచారంలో పట్టు బిగిస్తున్నాయి. ఈ నెల 11 నియంత్రానికి ప్రచారం ముగియనుంది. ఎనిమిది రోజులు మాత్రమే ప్రచార సమయం ఉండడంతో రాజకీయ పక్షాలు దూకుడు పెంచాయి. సభలు, సమావేశాలు, ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహిస్తూ ప్రచార పదును పెంచాయి. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ నెల 6న ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రచార సభలో పాల్గొన్నారు. నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల పరిధిలో బీజేపి పార్టీ నాయకులు సభలు నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేందుకు, రెండు చోట్ల గెలుపొందేందుకు బీజేపి సర్వశక్తులు వందుతుంది. ఈ నేపథ్యంలోనే జేపీ నడ్డాను రప్పిస్తున్నారు. అంతేకాకుండా బూతు స్థాయిలో ప్రచారం నిర్వహించేందుకు బీజేపి నిర్ణయించింది. తీవ్ర ఎండల దృశ్య సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ఇబ్బందికరంగానే మారింది.

2లో...

## ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

రిటర్నింగ్ అధికారి హనుమంతు కే.జెండగే



16లో...

# అంతా కల్తీమయం



- వినియోగదారుడికి కుచ్చుటోపి
- మామూళ్ల మత్తులో అధికారులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం



**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:** ఏమి తినాలన్నా భయమేస్తుంది, డబ్బులు పెట్టి కొనుగోలు చేసిన నిత్యవసర వస్తువులు కల్తీమయంతో రోగాలను కొనితెచ్చుకున్నట్లు అవుతుందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కల్తీకి కాదేది అనర్హం అన్నట్లుగా బియ్యం పిండికి పసుపు రంగు కలిపితే అది పసుపు. పాల పొడిలో నీళ్లు కలిపితే చిక్కటి పాలు, అరటి కాడ గుజ్జుతో అల్లం వెల్లుల్లి పేస్ట్ రసాయనాలు రుద్దితే నిగనిగలాడే పండ్లు, నాణ్యతలేని నూనెతో బిర్యానీ, నూడిల్స్, నాన్ వెజ్ వేపుళ్ళు, అబ్బో ఇలా ఇలా చెప్పుకుంటూ పోతే కాదేదీ కల్తీకి అనర్థం అన్నట్లుగా ఉంది. ఉదంతా నల్లగొండ జిల్లాలో చాలా చోట్ల జరుగుతున్న కల్తీ వ్యవహారం కొందరు వ్యాపారులు అత్యాశకు పోయి అతి తక్కువ కాలంలోనే లక్ష్యాధికారులు కావాలని కల్తీ సరుకులు తయారు చేస్తూ, దిగుమతి చేసుకుంటూ విక్రయిస్తూ అధిక లాభాలను పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఆకర్షనీయమైన ప్యాకింగ్‌తో కల్తీ వస్తువులను ప్రజలకు అంటగడుటున్నారు.

2లో...



## హుజూర్‌నగర్‌లో మద్యం సిండికేట్ మాయాజాలం



- అనుమతులు లేని బెల్ట్ షాపులతో దందా ..
- క్వార్టర్‌కు, బీర్‌కు రూ.20 నుంచి రూ.50 అదనం
- బ్రాండెడ్ విస్కీ, బీర్లు బెల్ట్ షాప్‌ల్లోనే లభ్యం
- అనుమతి లేకుండా రెస్టారెంట్లలో మద్యం సిట్టింగ్‌లు
- పట్టించుకోని ఎక్సైజ్, పోలీస్ అధికారులు
- ఎన్నికల కోడ్ ఉన్నా 24 గంటలు బెల్ట్ షాపుల్లో మద్యం

2వ పేజీలో...

**హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా అన్ని గ్రామాలలో బెల్ట్ షాప్‌ల అమ్మకాలు జోరుగా కొనసాగుతుంది. ప్రతి గ్రామంలో 5 నుంచి 10 బెల్ట్ షాప్‌లు కిరాణం షాప్‌ల మాదిరిగా వెలసి ఎక్కడ పడితే అక్కడ ఏ సమయంలోనైనా మద్య ం దొరుకుతుంది. గ్రామాలలో విచ్చలవిడిగా ఈ బెల్ట్ షాప్‌ల వల్ల యువత, గ్రామీణ కూలీలు పెద్ద ఎత్తున మద్యాన్ని సేవిస్తూ మత్తులో జోగుతున్నారు. నియోజకవర్గంలో ఉన్న మద్యం లైసెన్స్‌లు పొందిన వైన్ షాప్‌ల యజమానులు సిండికేట్‌గా మారి తమ షాపుల నుండి మద్యాన్ని బెల్ట్ షాప్‌ల నిర్వాహకులకు క్వార్టర్ సీసా, బీర్‌కు రూ.10లు అదనంగా తీసుకుంటూ అమ్మకాలు జోరుగా సాగిస్తూ లక్షలు ఆర్జిస్తున్నారు.

# అంతా కల్తీ మయం!

మొదటి పేజీ తరువాయి




నిత్యవసర సరుకులు ధరల పెరుగుదల కూడా ఇందుకు కారణం. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మార్కెట్‌లో విక్రయించే నిత్యవసర వస్తువులను తరచు తనిఖీలు చేపట్టి నమూనాలను సేకరించాల్సి ఉంటుంది. ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలను పరిశీలించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో నెలకు కనీసం 6 నమూనాలు తీసి ఎఫ్ఎస్ఎల్ (ఫుడ్ సేఫ్టీ లాబొరేటరీకి) పంపించాల్సి ఉంటుంది. అక్కడి నుంచి వచ్చే నివేదికా ఆధారంగా చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదులు వెల్లువెత్తిన సమయంలో మినహా అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. నామమాత్రంగా నమూనాలను సేకరించిన వాటి ఫలితాలు వచ్చేసరికి కేసు నీరుగారిపోతుంది. పెరిగిన హోటల్ కల్చర్... జిల్లా కేంద్రంతో పాటు ఎన్‌హెచ్-65 జాతీయ రహదారి వెంట గల చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడలతో చాలా పట్టణాలలో హోటల్ కల్చర్ బాగా పెరిగింది. ఏ చిన్న సందర్భమైన హోటలలో విందులు చేసుకోవడం అధికమైంది. ఇదే అదునుగా భావించిన కొందరు వ్యాపారులు కల్తీకి పాల్పడుతున్నారు. ఇక మారుతున్న కాలానుసారం మనుషుల జీవన విధానలలోనూ అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఉద్యోగులు మొదలుకొని రోజువారి కూలీల వరకు వివిధ పనులపై బయటకు వెళ్లినప్పుడు అవసరాన్ని బట్టి టీ, టిఫిన్, భోజనం కోసం హోటల్లో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీలు, రెస్టారెంట్లను ఆశ్రయిస్తున్నారు. ఎక్కువగా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు రద్దీగా కనిపిస్తున్నాయి. అయితే పెరుగుతున్న నిత్యవసర ధరలతో వ్యాపారులు కల్తీ వైపు మొగ్గు చూపుతున్నారు. చాలా చోట్ల నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదు. నిబంధనలకు విరుద్దంగా రంగులను



కలుపుతూ క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతకమైన రోగాలకు కారణమవుతున్నారు. మరికొంతమంది అయితే మాంసం విక్రయించే వారిలో బేరం కుదుర్చుకొని రోగంతో చనిపోయిన, గాయాల పాలైన వాటిని సైతం తక్కువ ధరలకు కొనుగోలు చేసి వంటకాలు చేస్తున్నారు. కుళ్ళిపోయిన ముదిరిపోయిన వారడు పట్టే కూరగాయలను పలువురు హోటల్ నిర్వాహకులుల, వ్యాపారులు తక్కువ ధరలకు లభిస్తుందని కల్తీ పదార్థాలతోనే వంటలు చేసి ప్రజలకు అంటగడుతున్నారు. ఎన్‌హెచ్65 రోడ్డుకు ఇరువైపులా ఉన్న పట్టణాలు, నల్లగొండ, మిర్యాలగూడ, చౌటుప్పల్, నకిరేకల్, దేవరకొండ, చిట్యాల, నార్కట్‌పల్లి, సూర్యాపేట రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి జాగ్రత్తలు లేకుండానే ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారు. అలాగే ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చాలని నాయకులు, అధికారులు చెబుతున్న ఎక్కడ కూడా అమలు కావడం లేదు. వినియోగదారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలను కల్తీ ఆహార పదార్థాల పైన చైతన్యవంతులను చేయవలసిన బాధ్యత కూడా అధికారులపై ఉన్నప్పటికీ జిల్లా ఆహార పదార్థాల కల్తీ నిరోధక శాఖ అధికారులు ఉమ్మడి జిల్లా ఇన్చార్జిల పేరుతో విధులకు హాజరు కాకుండా మీటింగ్‌ల వెళ్ళామని, అందుబాటులో లేమని చెబుతూ విధులకు సరిగ్గా హాజరు కావడం లేదనేది సర్వత్ర వినిపిస్తున్న విమర్శలు ఉన్నాయి. సెల్ఫోన్‌కు ఫోన్ చేసిన ఎత్తకపోవడం ఇది డిపార్డ్‌మెంట్ ఫోన్ కాదని మా సొంత ఫోన్ అని చెప్పడం, ఆఫీస్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆఫీస్‌కి వెళ్తే కార్యాలయంలో ఎవరు ఉండరని వినియోగదారులు విమర్శిస్తున్నారు. రైతులు అధిక దిగుబడి తొందరగా పంట, కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, రావడం కోసం అధికంగా ఎరువులు క్రిమిసంహారక మందులు వినియోగించడం వలన పంట దిగుబడి వచ్చి వాటిని తిన్న వినియోగదారుడు అనారోగ్యానికి గురి అవుతున్నాడు. షుగర్ పేషెంట్ పచ్చ జొన్న రొట్టె తినడం కోసం జొన్నలు అధికంగా కొనుగోలు చేస్తుండగా తక్కువ ధరకు లభించే తెల్ల జొన్నలకు పచ్చ రంగు వేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇది తెలియక తిన్న వినియోగదారుడు షుగర్ పెరిగి మరింత అనారోగ్యానికి గురవుతున్నారు.

ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు...

### ఏ.హిమగిరి అధ్యక్షులు నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ



జిల్లాలో ఏదో ఒక సందర్భాలలో తనిఖీలు చేపట్టి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం లాభోరోటరికి పంపుతున్నారు. కానీ ఫలితాలు మాత్రం వెల్లడించడం లేదు. నాసిరకం కల్తీ పదార్థాల వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఆసుపత్రులలో వేల రూపాయలు బిల్లులు చెల్లించాల్స న పరిస్థితి. అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. హోటల్ నిర్వాహకులు వ్యాపారులు కూడా నాణ్యమైన సరుకులనే వాడాలి. ఆహార పదార్థాల కల్తీ నిరోధక శాఖ అధికారులు షాపులను తనిఖీ చేసి కల్తీ ఆహార పదార్థాలను సీజ్ చేఇస లాబరేటరీకి టెస్ట్ కోసం పంపించినప్పుడు వ్యాపారస్తులు లాబరేటరీలో శాంపిల్ మార్చేయడం వారికి అనుకూలంగా రిపోర్ట్ చేస్తున్నారని వినియోగదారుల సంఘాలు మొబైల్ టెస్టింగ్ లాబరేటరీని తీసుకురావాలని ప్రజల ముందే షాపుల వద్ద శాంపిల్స్ సేకరణ చేసి అక్కడే ఫలితాలు వెల్లడించారు. జిల్లాకు మొబైల్ టెస్టింగ్ లాబరరేటరీ ఎప్పుడు వస్తుందో ఎక్కడ ఉంటుందో ప్రజలకు తెలియని పరిస్థితి ఏర్పడింది. వేసవి తాపం తీర్చుకోవడానికి తినే పుచ్చకాయ దిగుబడి కోసం అధికంగా ఎరువులు వాడుతున్నారని కొన్నిసార్లు పుచ్చకాయ తింటే మందుల వాసన వస్తుందని, ఎరుపు రంగు రావడం కోసం ఇంజక్షన్‌ను వాడుతున్నారు. రైతులు ఎక్కువ క్రిమింసహారక మందులు ఎరువులు తగ్గించి సేంద్రియ పంటల దిశగా మార్పు తీసుకురావాలని వినియోగదారుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అనారోగ్యం పాలైన వ్యక్తి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే పరీక్షల పేరుతో, జనరిక్ మందులు రాసి ఎమ్మార్పీ ధరలకు విక్రయించడం వినియోగదారుడిని దోపిడీకి చేస్తున్నారు. ఆహార పదార్థాల కల్తీ నిరోధక శాఖ అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండాలని మొబైల్ టెస్టింగ్ లాబరేటరీ జిల్లాకు ఎప్పుడు వచ్చి ఏ ప్రాంతాలకు తిరుగుతుందో ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు.

# పట్టు బిగిస్తున్న పార్టీలు

మొదటి పేజీ తరువాయి

దీంతో బూతు స్థాయిలో బాధ్యులను నియమించి ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీజేపి ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరిస్తూ ఓటు వేసి గెలిపించాలని ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు. ఈ మేరకు పార్టీ అధిష్టానము ఆయా జిల్లా అధ్యక్షులకు బూతు స్థాయిలో ఇంటింటికి వెళ్లి ఓటర్లును కలవాలని ఆదేశాలు జారీ చేసింది. పార్టీ అగ్ర నేతలు హాజరయ్యే సభలకు మాత్రమే ప్రజలను రప్పించి మిగిలిన సమయంలో ఇంటింటి ప్రచారం చేపట్టేందుకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు ఇంటింటి ప్రచారం పూర్తిగా ఇచ్చిన బీజేపి తిరిగి ఈ నెల 9 నుంచి 11 వరకు చివరి విడత ఇంటింటి ప్రచారం చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. ఎక్కువసార్లు ఓటర్లను కలిసేందుకు ఇంటింటి ప్రచారం తోడ్పడనుంది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండలాల స్థాయిలో రోడ్‌షోలు నిర్వహిస్తూ ప్రచారాన్ని వేగవంతం చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి లోక్‌సభ ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తదితరులు అభ్యర్థులు గెలుపుకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌లు, సమావేశాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా బూతు స్థాయిల్లో బాధ్యతలు నియమించి ఇంటింటి ప్రచారం చేపట్టేందుకు సమాయత్తమవుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను, జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను బూతు స్థాయిలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించనున్నారు. బీఆర్ఎస్ కూడా సభలు సమావేశాలు నిర్వహిస్తూ ఇంటింటి ప్రచారము చేపట్టేందుకు సిద్ధమవుతుంది. ఇది ఇలా ఉండగా ఎన్నికల ప్రచారంపై అధికారులు నజర్ పెంచారు. ఒకవైపు ఎన్నికల యంత్రాంగము, మరోవైపు పోలీస్ శాఖ అధికారులు ఎన్నికల ప్రచారంపై నిఘా ఉంచారు. 360 డిగ్రీల కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసేందుకు గాను కేంద్ర ఎన్నికల సంఘం నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేసింది. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తెచ్చారు. నగదు, మధ్యం తదితర వస్తువుల పంపిణీ అడ్డుకునేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టికల్ బృందాలు, వీడియో సర్వే లైన్ బృందాలు, వీడియో వ్యూ ఇంగ్ బృందాలను నియమించారు. ఈ బృందాలు క్రితంగా తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఆయా పార్టీల అభ్యర్థుల ఎన్నికల ప్రచారంపై నిగా పెట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో ప్రత్యేక నిఘా బృందాలు పనిచేస్తున్నాయి. నిఘా బృందాల వాహనాలకు 360 డిగ్రీల కోణం కెమెరాలు ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో వీటిని తయారు చేశారు. ప్రతి నియోజకవర్గంలో తనిఖీ బృందాలకు ఈ వాహనాలను అందుబాటులో ఉంచారు. రాష్ట్ర, జిల్లా ఎన్నికల కార్యాలయాలకు అనుసంధానం చేశారు. నియోజకవర్గాలలో జరిగే కార్యక్రమాలను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు వీక్షిస్తారు. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది నిఘా నేత్రాలు మరింత పటిష్టంగా పనిచేస్తున్నాయి. ఈ వారం రోజులు కీలకం కావడంతో ప్రత్యేక నిఘా బృందాలు వివిధ పార్టీల అభ్యర్థుల ప్రచారంపై నజరు పెంచాయి.

# మద్యం సిండికేట్ మాయాజాలం



మొదటి పేజీ తరువాయి

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ముఖ్యమైన విస్కీ, బ్రాందీ బ్రా ండ్‌లు, బీర్లు, లైసెన్స్ పొందిన వైన్ షాపుల్లో దొరకక పోయినా బెల్ట్ షాపులలో మా త్రం 24 గంటలు అందుబాటులో ఉండటం వల్ల మందుబాబులు విందులు చేసుకోవడం, తాగి తందనాలు అడటం రోజువారీ చర్యగా మారింది. నియోజకవర్గం లోని హుజూర్‌నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడులలో ఏర్పాటు చేసిన ఫుడ్ రెస్టారెంట్‌లలో అనుమతులు లేకుండానే మద్యం సిట్టింగ్‌లను ఏర్పాటు చేసి ఇక్కడ అమ్మకాలు జోరుగా మూడు పువ్వులు ఆరు కాయలుగా మద్యం వ్యాపారం కొనసాగుతుంది. ఎన్నికల సమయంలో నాటు సారా తయారీ, అమ్మకాల విషయంలో విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నా ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపుల జోలికి మాత్రం వెళ్లకపోవడం వెనుక రహస్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి ఉంది. సారా అమ్ి మ్మనా, తయారు చేసినా పట్టుకొని కేసులు పెడుతున్న ఎక్సైజ్, పోలీస్ అధికారులు కళ్ల ముందు అనుమతి లేకుండా ఎక్కడ పడితే అక్కడ మద్యం అము ్మతున్నా చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. గత నాలుగు నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికల సమయ ంలో బెల్ట్ షాపులపై దాడులు చేసినా ఎక్సైజ్, పోలీస్ అధికారులు పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చి మరో 12 రోజుల్లో ఎన్నికలు జరగనుండగా మద్యం అక్రమ అ మ్మకాలను అడ్డుకోకపోవడం పట్ల అనేక అనుమానాలు వ్యక్ త్మవుతున్నాయి. ముఖ్యంగా వైన్స్ సిండికేట్‌ల ద్వారా బెల్ట్ షాపులు నడిచేందుకు లోపాయికారి ఒప్పంద ంతో పాటు ముడుపులు అందుతుండటంతో ఈ బెల్ట్‌షాప్‌ల అమ్మకాలు జోరు రోజు రోజుకు పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. మారుమూల గ్రామాల్లో సైతం మం చినీటికి కొరత ఉందేమో కానీ మద్యం దొరకడం మాత్రం బెల్ట్ షాప్‌ల వల్ల తేలికైందని గ్రామీణ ప్రాంత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని పట్టణాలలో, పల్లెల్లో, నివాస గృహాల సమీపంలో కిరాణాషాపుల కన్నా ఎకు ్కవగా మద్యం బెల్ట్ షాప్‌లే ఎక్కువగా ఉన్నాయని మహిళలు పేర్కొంటున్నారు. గత కొన్ని రోజుల క్రితం మట్టపల్లికి చెందిన ఒక వ్యాపారి వద్ద 105 మద్యం సీసాలు దొరకడం బెల్ట్ షాపులకు మద్యం విచ్చలవిడిగా సరఫరా జరుగుతుందనడానికి ఉదాహరణగా చెప్పవచు ్చ. సంబంధిత అధికారులు ఇప్పటికైనా ఈ విషయంలో విస్తృతంగా నాటుసారా నిర్మూలన చేస్తున్నట్లుగా బెల్ట్ షాపులపై దాడులు చేసి నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

## పదవ తరగతి విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

*హాలియా, (ప్రభాతవార్త), మే 3:*

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పిట్టల రమ్యశ్రీ, రమావత్ తారక రూపను నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి శుక్రవారం సన్మానించారు. ఈసందర్భంగా విద్యార్థులిద్దరిని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపి మునుముందు కూడా ఇలాంటి ఫలితాలను సాధించా లన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ కాకునూరి నారాయణగౌడ్, యువజన



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, విద్యార్థుల తల్లి తండ్రులు పార్వతమ్మసైదులు, శాంతిప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఖజానాకు భారీ చిల్లు

*గుర్రంపోడ్, మే 3 , (ప్రభాతవార్త):*

గుర్రంపోడ్ మండల పరిధిలో గల పలు రైస్ మిల్లుల యాజమాన్యం ప్రతి నెల విద్యుత్ సంస్థకు వచ్చే ఖజానాను దారి మళ్లిస్తున్నారు. ప్రతి రోజు రైస్ మిల్లులకు యాజమాన్యం వేయిల కొద్ది లీటర్లలో నీటిని వినియోగించడం జరుగుతుంది. కానీ రైస్ మిల్లుల యాజమాన్యం తెలివిగా తమ మిల్లుల ఆవరణంలో నీటి బోరులను ఉపయోగించుకోకుండా రైతుల వద్ద ఉండే ఉచిత బోరు నీళ్లను సంవత్సరంకు ఎంతో కొంత డబ్బులను రైతులకుఆశ చూపించి రైస్ మిల్లులకు ఉచిత బోరు నీటిని వినియోగించడం జరుగుతుంది. ఇలా రైస్ మిల్లులకు ఉచిత రైతు బోరు నీటిని వాడడం వల్ల విద్యుత్ వచ్చే ఖజానాకు చిల్లు పడుతుంది. రైస్ మిల్లు యాజమాన్యాలు ప్రతి నెల బిజినెస్ క్యాటగిరి వైజ్‌గా ఒక యూనిట్ అధిక సంఖ్యలో డబ్బులు విద్యుత్ సంస్థకు చెల్లించవలసి ఉంటుంది. కానీ రైస్ మిల్లుల యాజమాన్యం తెలివిగా రైతులు వినియోగించుకునే ఉచిత కరెంట్‌లు బోరు నీటిని మిల్లులకు వినియోగించడం జరుగుతుంది. ఇలా రైతులు ఉపయోగించే ఉచిత కరెంటు మిల్లుల యాజమాన్యం వినియోగించుకొని విద్యుత్ సంస్థకు వచ్చే భారీ ఖజానాను రాకుండా మోసం చేస్తుంది.

## రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు కృషి

*కోదాడ రూరల్,(ప్రభాతవార్త):*



రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు నిరంతరం కృషి చేస్తున్నాయని కోదాడ పిఏసిఎస్ ఛైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయంలో పంట రుణం తీసుకున్న కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామానికి చెందిన వట్టికూటి శ్రీను ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. కాగా అతను సంఘంలో రుణం తీసుకున్న సమయంలో జనతా ఇన్సూరెన్స్ కల్పించడంతో ఇన్సూరెన్స్ సంస్థ నుండి మంజూరైన రూ.లక్ష చెక్కును అతని భార్యకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు సహకార సంఘాలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్ ప్రభాకర్ రావు, జాబిశెట్టి చంద్రమౌళి, సీఈఓ మంద వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్‌టియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, మే 3 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్‌లో శుక్రవారం ఐఎన్‌టియుసి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ స్మారక భవన్ ముందు కార్మిక జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానిక సిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాజీవ్ స్మారక భవన్‌లో మేడే ఉత్సవాల భాగంగా అగ్గోని వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బోయ రామచంద్రం, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, ఎం.ఎ.ఖయ్యూం, బత్తుల శ్రీహరి, ఎస్‌కె.బడేసాబ్ కందగట్ల చరణ్, ఎండి.ఎజాస్, ఎండి.కలీల్, చెరుకు లింగస్వామి, వట్టికోట కోటయ్య, సిలివేరు శ్రీశైలం, వసీం, వెంకటేశం, నాగయ్య, పాతిరి రమేష్, ఆవుల ఏసు తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*కట్టంగూర్, మే 3,(ప్రభాతవార్త)*





రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన జాతీయ రహదారి హైదరాబాద్-విజయవాడపై జరిగింది. ఇందుకు సంబంధించి కట్టంగూర్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామానికి చెందిన సోమపొంగు నాగేశ్వరరావు(33) శుక్రవారంరోజున ఉదయం 9 హైదరాబాద్ నుండి తన గ్రామం మల్కాపురానికి తన కూతురు మనిషతో కలిసి తన బైక్ నెంబర్ఏపి16ఎజి 1163 గల దానిపైన బయలుదేరి వస్తుండగా మార్గమధ్యంలో కట్టంగూరు గ్రామ శివారులోని ఎన్ఎచ్65 రోడ్డుపైన మధ్యాహ్నం ఒకటి ముప్పై నిమిషాలకు రాగానే తీవ్రమైన ఎండ తీవ్రత వల్ల నాగేశ్వర్ నడుపుతున్న బైకు అదుపుతప్పి అజాగ్రత్తగా రోడ్డుకున్న ఎడమ వైపు డివైడకు గుద్దడంతో మృతుడికి తలకు ముందు భాగంలో బలమైన రక్త గాయం అయి నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందినాడు. ఈమేరకు మృతుని భార్య రాజ్యం అందించిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు కట్టంగూర్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు వెల్లడించారు.

## ఆధారాలు లేని ఎలక్ట్రానిక్ వస్తువులను పట్టుకున్న పోలీసులు

*నార్కట్‌పల్లి,మే 3 (ప్రభాతవార్త)*

ఎన్నికల నిమవావళి అమలులో భాగంగా ఎటువంటి అక్రమ రావాణాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలలో భాగంగా శుక్రవారం నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి మరియు సిబ్బంది నిర్వహించిన వాహనాల తనిఖీలలో భాగంగా టిఎస్ 07 యుఎన్ 3758 నెంబర్ గల డిసిఎంలో హైదరాబాదు నుండి నల్లగొండ వెళుతున్న వాహనంలో 103 ఏసీలు, రిఫ్రిజిరేటర్లు ఉన్నాయి,వీటి విలువ రూ.23,25,430/- గా నిర్ధారించారు.అయితే వాటికి సరైన ఆధారాలు చూపలేకపోయిన నేపధ్యంలో వీటిపి కమర్షియల్ టాక్స్ ఆఫీసరుకు అప్పగించినట్లు తెలిపారు.



## నేరాలు-దారుణాలు

## నేడు విద్యుత్‌కు అంతరాయం

*హాలియా, (ప్రభాతవార్త), ఏప్రిల్ 29:*

హాలియా మున్సిపాలిటీలోని రెడ్డికాలనీ, హైస్కూల్ ఏరియా, బొడ్డాయి బజార్‌లో శనివారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు హాలియా విద్యుత్ ఏఈ బాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి ఎల్‌టీ 3ఫేజ్ లైన్ కన్వర్షన్ పనులు చేపడుతున్నందున హాలియా మున్సిపాలిటీలోని రెడ్డికాలనీ, హైస్కూల్ ఏరియా, బొడ్డాయి బజార్‌లో వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు పేర్కొన్నారు. గృహ,వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

## సిబ్బంది అప్రమత్తతో తప్పిన ప్రమాదం

*నడిగూడెం,మే03, (ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెం చౌదరిచెరువు సమీపంలో వరికొయ్యలకు గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం నిప్పంటించారు. మంటలు దావాణంలో వ్యాపించి గ్రామంలోకి అలుముకున్నాయి. సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకుని వచ్చారు. దీంతో పెనుప్రమాదం తప్పింది. ఎంపీవో దుర్గాప్రసాద్, అధికారులు దగ్గరుండి పరిస్థితిని సమీక్షించారు. రైతులు ఎవరైనా వరికొయ్యలకు నిప్పు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు అన్నారు. అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నందున వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దని సూచించారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ మృతి

*మిర్యాలగూడ, మే 3 (ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మీద నుంచి కిందపడి డ్రైవర్ మృతి చెందినట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్ శుక్రవారం తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..దామరచర్ల మండలం గేరితండాకు చెందిన రమావత్ గోవర్ధన్(42) వ్యవసాయ పనులపై ట్రాక్టర్ తోలుకొని మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం వెళ్లి వస్తున్నాడు. కొత్తగూడెం సమీపంలో సడెన్‌గా గేదె అడ్డు రాగా దాన్ని ఢీకొట్టి ప్రమాదవశాత్తుగోవర్ధన్ నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై కిందపడ్డాడు. ఈ ఘనటలో తీవ్ర గాయాలపాలైన గోవర్ధన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు సంతానం కాగా భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వడ దెబ్బతో వ్యక్తి మృతి

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*



అత్యధిక ఉష్ణోగ్రత, వేడిగాలి, వడ దెబ్బతో వ్యక్తి మృతి చెందిన సంఘటన భువనగిరి మండలం అనంతారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. అనంతారం గ్రామానికి చెందిన ఎల్లంల నర్సిరెడ్డి(55) భువనగిరి మండలం వేంబాయికి ద్విచక్ర వాహనంపై ఒక కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో భువనగిరి పట్టణంలోని న్యూడైమండ్ స్కూల్ వద్ద కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు. రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులు అధిగమనించి భువనగిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు భువనగిరి ఏరియా హాస్పిటల్ డాక్టర్లు నిర్ధారించారు.

# ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ : బూర నర్సయ్యగౌడ్







**బీబీనగర్, మే 3 ప్రభాతవార్త :** ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఒరిగిందేమి లేదని బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ఆరోపించారు. బీబీనగర్ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఆరు గ్యారంటీలల్లో ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. రైతులకు రుణమాఫీ, ఆడ పిల్లలకు పెళ్లి అయితే రూ.లక్షతో పాటు తులం బంగారం ఇలా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. ఆగస్టు 15 పేరుతో రైతులను మరోసారి మోసం చేయనున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరువు వస్తుందన్నారు. ఒక్కసారి మోసపోతే ఐదేళ్లు మోసపడతామనిన్నారు. ప్రధాన మంత్రి మోడీ సహాయంతో ఢిల్లీ నుంచి బీబీనగర్‌కు రూ.1400 కోట్లతో ఎయిమ్స్ తీసుకువచ్చినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఉపయోగపడే ఎయిమ్స్ ద్వారా ఉపాధి అవకాశాలు కూడా యువతకు లభిస్తాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందన్నారు. మరోసారి మోడీని ప్రధానిగా చేయాలని కోరారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తమకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కడెం పాండు, బిజెవైఎం రాష్ట్ర నాయకులు అంబటి తరుణ్‌రెడ్డి, పిట్టల అశోక్, పంజాల శ్రావణ్ గౌడ్, గూడూరు నరోత్తంరెడ్డి, బోయపల్లి గోపాల్‌రెడ్డి, దొంతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, అమర్ లింగం, భువనగిరి స్వామిగౌడ్, సందానందగౌడ్, మురళి, బ్రహ్మాచారి, శివరామకృష్ణ, వంగరి పరంకుశం, శ్రీకాంత్‌గౌడ్, నాగరాజు తదితరులున్నారు.

## సాధారణ పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ





**ప్రభాతవార్త సూర్యాపేట:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట జిల్లాకు వచ్చిన సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీకి జిల్లా అధికారులు శుక్రవారం స్వాగతం పలికారు. కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సిహెచ్. ప్రియాంక, బిఎస్. లతా స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందజేసి ఆహ్వానించారు.

## ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన అదపు కలెక్టర్



**కట్టంగూర్, మే 3,ప్రభాతవార్త :** మండలంలో జరుగుతున్న హోమ్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) టి.పూర్ణచంద్ర పరిశీలించారు. కాగా 85సంవత్సరాలకు పైబడిన వారిందరికి ఓటింగ్ ప్రక్రియలో భాగంగా వారికి ఇంటివద్దనే ఎన్నికల అధికారులు వచ్చి ఓటు వేయించడం తెలిసిన విషయం. మండలవ్యాప్తంగా 25ఓటర్లు ఉండగా వారిలో శుక్రవారం 11మంంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కాగా శనివారం కూడా ఓటింగ్ ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. శుక్రవారం మండలంలోని గార్లబాయిగూడెం, అయిటిపాముల, బొల్లేపల్లి, పామన్‌గుండ్ల,పిట్టంపల్లికి చెందిన ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ సిబ్బందికి మెరుగైన శిక్షణ ఇవ్వాలి

- ఎన్నికలు సజావుగా, సమర్థవంతంగా నిర్వహించాలి
- ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్, ఎస్పిలతో కలసి పరిశీలన
- సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్యవంశీ

**ప్రభాతవార్త సూర్యాపేట:** జిల్లాలో లోక్‌సభ ఎన్నికలు సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బందికి నాణ్యమైన శిక్షణ అందించాలని 13-నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులుల మనోజ్ కుమార్ మనిక్‌రావు సూర్యవంశీ అన్నారు. శుక్రవారం ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సిబ్బందికి ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ తీరును, పోస్టల్ ఓటింగ్ సెంటర్ అలాగే డి.ఆర్.సి సెంటర్‌ను పరిశీలించారు. జిల్లాలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో చేసిన ఏర్పాట్లు అన్ని అద్భుతంగా ఉన్నాయని జిలనఆల యంత్రాంగాన్ని అభినందించారు. అంతకు ముందు కొత్త మార్కెట్ యార్డులో గల స్ట్రాంగ్



రూమ్‌ను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, యస్.పి. రాహుల్ హెగ్డేలతో కలిసి పరిశీలించి పోలింగ్ యంత్రాల వివరాలను అడిగి తెలిసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు యస్.పి నాగేశ్వరరావు, ఆర్.డి.ఓ వేణు మాధవ్, తహశీల్ధార్ శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ప్రారంభమైన హోమ్ ఓటింగ్



- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- జిల్లా రిటర్నింగ్ అధికారి హనుమంతు కే.జెండగే

**భువనగిరి ప్రభాతవార్త:** ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లకు అవగాహన కల్పించాలని, ప్రశాంతంగా పారదర్శకంగా జరిగే ఎన్నికల ప్రక్రయిలో సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే వివిధ రాజకీయల పార్టీల ప్రతినిధులను కోరారు. కాన్ఫరెన్స్ హాలులో ఆయన పోలింగ్ సిబ్బందితో సమావేశమై ఓటరు జాబితా, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్, ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్, పోస్టల్ బ్యాలెట్స్, హోమ్ ఓటింగ్ తదితర విషయాలను వివరించారు. మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 2141 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు కలిపి మొత్తం 18,08,585 ఓటర్లు ఉన్నారని, వీరిలో 8,98,416 మంది పురుషులు, 9,10,090 మంది స్త్రీలు, 79 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. గత నెల 25 నుండి ఓటరు సమాచార స్లిప్స్ ఇంటింటికి పంపిణీ ప్రారంభించడం జరిగిందని, మే 1వ తేదీ వరకు మొత్తం 12,65,046 స్లిప్స్ పంపణీ చేయడం జరిగిందని, మిగిలిన 5,43,539 ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ ఈనెల 8వ తేదీలోగా పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని, వాటితో పాటే ఓటరు గైడ్ బుక్లెట్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈనెల 4వ తేదీన 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఈవీఎం యంత్రాల రెండవ విడుత ర్యాండమైజేషన్ చేయనున్నట్లు తెలిపారు. అలాగే 5వ తేదీన ఈవీఎం యంత్రాల కమీషనింగ్ జరుగుతుందని తెలిపారరు. ఎన్నికల విధులకు సంబంధించి 13213 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకుంటున్నారని, 656 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1364 మంది 85 సంవత్సరములు పైబడిన వారు, దివ్యాంగులు హోమ్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. భువనగిరి పార్లమెంట్‌లోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఎన్నికలలో రేట్ కార్డు ప్రకారం అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా మూడు రిజిష్టర్లలో ప్రతి రోజూ వ్యయ ఖర్చులు, క్యాష్ వివరాలు, బ్యాంక్ ట్రాన్సాక్షన్స్ నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో మొత్తం మూడు సార్లు అభ్యర్థి లేదా అతను సూచించిన ప్రతినిధి ద్వారా ఎన్నికల ఖర్చు వివరాలు అందించాలని, ఒక వేళ అందించనట్లయితే 1951 యాక్ట్ సెక్షన్ 10-ఏ క్రింద మూడు సంవత్సరాలు పోటీ చేయడానికి అర్హత కోల్పోతారని తెలిపారు. ప్రతి ఒక్క అభ్యర్థి 95 లక్షల వరకు ఖర్చు చేయవచ్చునని, ఎన్నికలు అయిన తర్వాత రిటర్నింగ్ అధికారి వద్ద ఎన్నికల ఖర్చు ఫైనల్ రీకన్సిలేషన్ చేసుకోవాలని తెలిపారు. సువిధ ద్వారా ర్యాలీలు, సమావేశాలు, సభలకు సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వద్ద నుండి అనుమతులు పొందవచ్చునని, తేదీ సమయం స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 13న పోలింగ్ సమయాన్ని గంట పాటు పొడిగిస్తూ ఎన్నికల కమీషన్ ఉత్తర్వులు జారీ చేసిందని, పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, ఎన్నికల సూపర్డెంట్ నాగేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాల్సిందే

రిటర్నింగ్ అధికారి
హనుమంతు కే.జెండగే



భువనగిరి ప్రభాతవార్త: ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే నోడల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన నోడల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు తీసుకోవాలని, నోడల్ అధికారులు విధి విధానాల మార్గదర్శకాల పట్ల క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనేలా, ఓటింగ్ శాతం పెరిగేలా స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని, పోలింగ్ సిబ్బందికి కావలసిన అన్ని రకాల మెటీరియల్ సిద్ధంగా ఉంచాలన్నారు. ఎన్నికల సిబ్బందిని తరలించే వాహనాల ఫిట్ నెస్ పరీక్షించి సిద్ధం చేయాలని, ఎన్నికల కోడ్ పర్యవేక్షించే టీములు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కరించచేలా చర్యలు తీసుకోవాలని, సువిధ యాప్ ద్వారా రాజకీయ సభలు, ర్యాలీలు, వివిధ శాఖలు ఇవ్వాల్సిన అనుమతులను నిబంధనల ప్రకారం సకాలంలో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం జప్తు చేసిన నగదు, వస్తువులను స్క్వాడ్ టీములు, పోలీస్ అధికారులు సమన్వయంతో సీజర్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. నియోజకవర్గాలకు సంబంధించిన ఎంసీసీ టీములు సమన్వయం చేసుకోవాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు తాగునీరు సౌకర్యం, నీడ, ఫస్టట ఎయిడ్ కిట్ ఉండాలని, సెలైన్ కిట్, ఓఆర్ఎస్ పాకెట్స్ ఉంచాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రత్యేకంగా దివ్యాంగులకు వీల్ చైర్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేసేలా స్వీప్ ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేయాలని, నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. హీట్ వే ఉంది కాబట్టి అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

## లోక్‌సభ ఎన్నికలకు చేసే ఖర్చును డిడి రూపంలో చెల్లించాలి



నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోటీలో ఉన్న అభ్యర్థులు నామినేషన్ రోజు నుండి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోసం చేసే ఖర్చును చెక్కు లేదా డిడి రూపంలో మాత్రమే చెల్లించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ తెలిపారు. అలాగే ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతాను తెరిచి ఉండాలని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాల తనిఖీలో భాగంగా శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల లెక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యవయ పరిశీలకులు పోటీలో ఉన్న అభ్యర్థులకు వారి ప్రతినిధులకు పలు సూచలనలు చేస్తూ అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయ్యేవరకు కేవలం 10000 రూపాయల వరక మాత్రమే నగదు ఖర్చు చేసేందుకు అవకాశం ఉందని, ఆ మొత్తం సైతం బ్యాంక్ నుండి విత్ డ్రా చేసి ఖర్చు చేయవలసి ఉంటుందని, పదివేలకు మించి ఎట్టి పరిస్థితుల్లో నగదును ఖర్చు చేయడానికి వీలులేదని, ఖర్చు మొత్తం చెక్కులు లేదా డిడి రూపంలో చేయాలని చెప్పారు. అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలను తూ.చ తప్పకుండా పాటించాలని, అభ్యర్థులు మూడు పర్యాయాలు వారి ఎన్నికల ఖర్చుల వివరాలు ఎన్నికల పరిశీలకులతో తనిఖీ చేయించుకోవాలని, లేనట్లయితే ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికలలో అనర్హత కింద పరగనించబడతారని తెలిపారు. అసిస్టెంట్ ఎలక్షన్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ సురేష్, అకౌంటింగ్ టీం, పోటీలో ఉన్న అభ్యర్థులు ఉన్నారు.

# మహిళా రక్షణలో షి టీమ్ బృందాలు

- జిల్లా యస్.పి చందనా దీప్తి
- మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు




నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి: ఏప్రిల్ నెలలో మొత్తం 13 పిర్యాదులకు 01 కేసు నమోదు. నల్లగొండ జిల్లా షి టీమ్ బృందాలు మహిళా రక్షణలో ముందుంటూ ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ రక్షణ కల్పిస్తుందని, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా యస్పి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో ఏప్రిల్ నెలలో మొత్తం 13 ఫిర్యాదులకు రాగ వాటి విచారణ అనంతరం 01 కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో షి టీమ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ మన్ననలు అందుకుంటున్నాయి నల్లగొండ షీ టీమ్స్ బృందాలు...రక్షణ కల్పించే విషయంలోనే కాదు మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షి టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయి అన్నారు. ఏప్రిల్ నెలలో వచ్చిన పిర్యాదులు: 13, పెట్టి కేసెస్: 22, అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్: 38, కౌన్సిలింగ్: 26, రెడ్ హ్యాన్‌డెడ్: 16 మెంబర్స్, హాట్ స్పాట్స్ 60 విజిటింగ్ చేయనైనది అని తెలిపారు.

### సామాజిక మధ్యమాల పట్ల జాగ్రత్తా జిల్లా ఎస్పీ

సామాజిక మధ్యమాలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టా గ్రామ్‌లలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాఇ ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫోటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో ఫోటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని సూచించారు. అదే విధంగా పోస్ట్ చేసే ఫోటోలు ప్రైవసీలో ఉండేలా చూసుకోవాలని, సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటిఇన ఎత్తవద్దని సూచిస్తున్నారు. మైనర్ బాలికలపై, మహిళలపై లైంగిక వేదింపులు జరుగుతున్నా మీరు మొదటగానే మాకు తెలియ పరిస్తే మీకు ఇబ్బంది లేకుండా చూడగలము. మీరు చెప్పకుండా బయపడుతూ ఉంటే సమస్య పరిష్కారము కాదు ఇంకా ఎక్కువగా అవుతుంది కాబట్టి మీరు ఒక్క ఫోన్ కాల్ చేసి చెప్పగలరు అని తెలిపారు.

### మహిళా సమస్యలపై పిర్యాదు చేయడానికి సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

నల్లగొండ జిల్లా షీ నెం: 8712670235, జిల్లా ఎస్పీ: 8712670200, షి టీమ్ ఇన్‌చార్జి సిఐ కరుణాకర్: 8712670143, మిర్యాలగూడ ఇంచార్జీ యస్.ఐ కోటేష్: 8096004465 నెంబర్లకు నేరుగా పిర్యాదు చేయవచ్చు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

*చిట్యాల రూరల్, మే 3, ప్రభాతవార్త:*

క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని హాకీ సీనియర్ క్రీడాకారులు, వ్యాయమ ఉపాధ్యాయులు కొండ పరమేష్, గంగాపురం రాము అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హాకీ వేసవి శిక్షణ శిభిరాన్ని వారు శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ఉచిత హాకీ శిక్షణ శిబిరాన్ని ఈనెల 31 వరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా క్రీడల పట్ల మక్కువతో క్రీడల్లో నైపుణ్యం సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎలుగు చంద్రశేఖర్,



ఉయ్యాల లింగస్వామి, నవీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్‌టియుసి ఆవిర్భావ దినోత్సవం



*నార్కట్‌పల్లి,మే 3 ప్రభాతవార్త*

ఐఎన్‌టియుసి 103వ ఆవిర్భావ దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య కలిసి ఐఎన్‌టియుసి అధ్యక్షుడు రుద్రోజు శేఖర్‌తో పట్టణ కేంద్రంలో జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.100 ఏళ్ళ పైన చరిత్ర గల కాంగ్రెస్ తోనే దేశాభివృద్ధి సాధ్యమని వారు అన్నారు.కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, ఐతరాజు యాదయ్య, దూదిమెట్ల స్రవంతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, సమ్మద్, సత్యనారాయణ, కనకయ్య, సైదులు, శంకర్, శ్రీపతి గణేష్, సంపత్, షరీఫ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 9 లక్షల నగదు పట్టుబడి



*నార్కట్‌పల్లి,మే 3 ప్రభాతవార్త*

లోక్‌సభ సాధార ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి మరియు సిబ్బంది పట్టణ కేంద్రంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా సరైన ఆధారాలు లేకుండా వివిధ వ్యక్తుల వద్ద నుండి రూ.9,20,000/-లు దొరకగా వాటికి సదరు వ్యక్తులు ఎటువంటి ఆధారాలు చూపలేకపోయినందుకు గాను అట్టి డబ్బును పట్టుబడి చేసి ట్రెజరీకి పట్టుబడి చేసినట్లు తెలిపారు.

# టెక్నో ఫెస్టులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

-సాంకేతిక నైపుణ్యాల పెంపుకు టెక్నో ఫెస్టులు

-కిట్స్ టెక్నో ఫెస్టివల్‌లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

*కోదాడ రూరల్,(ప్రభాతవార్త):*

టెక్నో ఫెస్టులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని జేఎన్టీయూ జగిత్యాల ప్రొఫెసర్ సురేష్ కుమార్ అన్నారు. స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన టెక్నో ఫెస్ట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి టెక్నో ఫెస్ట్ ప్రారంభించి మాట్లాడారు. ఫెస్ట్‌లో భాగస్వాములైన విద్యార్థుల ప్రతిభాపాఠవాలు పెంపొందు తాయన్నారు. విద్యార్థుల శక్తి సామర్థ్యాలు పెరుగు తున్నాయన్నారు. విద్యార్థులు పరిశోధనాత్మక రంగాల వైపు దృష్టి సారించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ మాట్లాడుతూ.. నేడు కృత్రిమ మేధ, బిగ్ డేటా ఆటోమేషన్ వంటి అంశాలు నేటి సాంకేతికతను ప్రభావితం చేస్తున్నాయని విద్యార్థులు వీటిపై నైపుణ్యతను పెంచు కోవాలన్నారు. కళాశాల అకాడమిక్ అడ్వాయిజర్ పోతూగంటి నాగేశ్వరరావు, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ సిహెచ్.నాగార్జున్ రావులు మాట్లాడుతూ.. కళాశాల యాజమాన్యం విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఉభయ రాష్ట్రాల



పరిధిలో టెక్నో ఫస్ట్ కోదాడలో నిర్వహించడం కిట్స్ కళాశాలకు గర్వకారణం అన్నారు. కాగా కళాశాలలో నిర్వహించిన ఫెస్ట్‌కు ఉభయ రాష్ట్రాల నుండి వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు భారీగా హాజరయ్యారు. ఫెస్ట్‌లో పేపర్ పోస్టర్ ప్రజెంటేషన్ ప్రాజెక్ట్ ఎక్స్ పో టెక్నికల్ క్విజ్ పోటీల్లో విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినులు ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణారావు, టెక్నికల్ ఫెస్ట్ కన్వీనర్లు డాక్టర్ ఎండి.ఎజాజ్, నరేష్ రెడ్డి, కళాశాల హెచ్వోడీలు రమేష్, స్రవంతి, జనార్ధన్, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



కోదాడ

వార్త

## మండలంలో హోం ఓటింగ్

*నడిగూడెం,మే03, (ప్రభాతవార్త :*

మండలంలోని రామాపురం, రత్నవరం, చాకిరాల, నడిగూడెం, సిరిపురం గ్రామాలలో శుక్రవారం హోం ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో 85 సంవత్సరాలు నిండిన వృద్ధులు, దివ్యాంగులు, 18 మంది ఉన్నారు. మొదటి రోజు 9 మంది ఓటర్లు హోం ఓటింగ్‌ను ఉపయోగించుకున్నట్లు తహసిల్దార్ హేమమాలిని తెలిపారు. పోలింగ్ సిబ్బంది, ఏజెంట్లు, రెవెన్యూ అధికారులు దగ్గరుండి హోం ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నేడు కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు.

## శిక్షణ తరగతులతో భాష నైపుణ్యత

*మునగాల (ప్రభాతవార్త):*



ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులతో భాష నైపుణ్యత నిర్వహించినట్లు ప్రాథమికోన్నత పాఠశాల జగన్నాథపురంలో ఎస్జీటీగా పనిచేస్తున్న వి.భరత్ బాబు తెలిపారు. ఇక్కడ రెండు రోజులు ఇంగ్లీష్ భాష మీద వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్‌లో విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా పట్ల సృజనాత్మక శక్తులు ఏ విధంగా పెంపొందించాలి వినూత్న రీతిలో ఏ విధంగా బోధించాలి అనే అంశాలను కంప్యూటర్స్ బేస్డ్ వర్క్ షాప్ ద్వారా కార్యక్రమాలు నిర్వహించారని, ప్రాథమిక దశలో విద్యార్థుల్లో ఇంగ్లీషు భాషను ఆనందంగా సరలంగా ప్రత్యక్ష కృత్య బోధనా ఆధార పద్ధతుల ద్వారా ఎలా బోధన చేయాలో ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన ఏవిధంగా చేయాలో ఈ వర్క్ షాప్ ద్వారా ఉపాధ్యాయులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని విద్యార్థుల్లో దాగి ఉన్న ఇంగ్లీషు భాష శక్తులను ఇంగ్లీసు భాష పట్ల గ్రామీణ విద్యార్థులలో ఉపాధ్యాయులు పెంపొందించాలని, ఆ విధంగా కృషి చేయాలని వర్క్ షాప్ ద్వారా తెలుసుకున్నారు అన్నారు. అనంతరం సర్టిఫికెట్లు అందించినట్లు చెప్పారు.

## ఘనంగా కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు

*కోదాడ రూరల్,(ప్రభాతవార్త):*



మున్సిపల్ పరిధిలోని కొమరబండలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవి కల్యాణ మహోత్సవ వేడుకలను ఆ కులస్తులు వైభవంగా నిర్వహించు కుంటున్నారు. మొదటి రోజైన శుక్రవారం దేవతామూర్తులకు అభిషేకం, జలబిందెలు, పంచామృత స్నానం, నైవేద్యం వంటి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు, యువతులు జలబిందెలతో నృత్యాలు చేస్తుఆలయం వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శనివారం స్వామివారి కల్యాణం, ఆదివారం మోకు ముస్తాదులతో పలు పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంపెట రవి గౌడ్, కులపెద్ద సంపెట రామయ్య, సంపెట ఉపేందర్, సంపెట సీతయ్య, వేముల వీరబాబు, ఎర్రగాని చంద్రరావు, పంతంగి సత్యం, బండారు విజయ్, అనంతు, సత్యం గౌడ కులస్తులు ఉన్నారు.

## అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

*నడిగూడెం,మే03, (ప్రభాతవార్త :*

ఏప్రిల్ 30న 10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. జూన్ 3 నుంచి 10వ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేలా బోర్డ్ అధికారులు షెడ్యూల్ ప్రకటించారు. జూన్ 13 వరకు పరీక్షలు జరగనున్నాయి. 1 నుంచి 3 సబ్జెక్టులు ఫెయిల్ అభ్యర్థులు రూ.110 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. 3 కంటే ఎక్కువ సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులు రూ.125 ఫీజు చెల్లించాలి. పరీక్షలకు రెండు రోజుల ముందు వరకు రూ.50 ఆలస్య రుసుము చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చునని బోర్డు అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జూన్ 3న తెలుగు పరీక్ష, 5న హిందీ, 6న ఇంగ్లీష్, 7న గణితం, 8న భౌతికశాస్త్రం, 10న జీవశాస్త్రం, 11న సాంఘిక శాస్త్రం పరీక్షలు జరగనున్నాయి. సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు జరుగుతాయి. ప్రతి రోజు పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.30 నిమషాల వరకు నిర్వహించనున్నారు. ప్రథమ భాషలో కాంపోజిట్‌కోర్స్‌ల పరీక్షలు, ఉదయం 9.30 నుంచి 12.50 గంటల వరకు నిర్వహించేలా షెడ్యూల్‌ను రూపొందించారు. 10వ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులు అంతా ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 16 వరకు పరీక్షఫీజు చెల్లించాలని విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## సౌకర్యాల కల్పనతో తొలగిన ఇక్కట్లు

*నడిగూడెం,మే03, (ప్రభాతవార్త :*

మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో పనుల వద్ద కూలీలకు సౌకర్యాలు కల్పించడంతో ఇబ్బందులు తొలిగాయి. టెంట్లను ఏర్పాటు చేశారు. మంచినీటి సౌకర్యాన్ని అందుబాటులో ఉంచారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూలీలకు అందజేస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల లోపు పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎండ వేడిమి దృష్ట్యా కూలీలు ఉదయాన్నే పనులకు వెళ్తున్నారు. ఎండదెబ్బ సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యసిబ్బంది కూలీలకు సూచిస్తున్నారు. మండలంలోని 15 గ్రామపంచాయతీలలో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వైద్య సిబ్బంది పనుల వద్దకు వెళ్లి కూలీలకు ఎండ దెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు. వడదెబ్బ సోకినట్లుగా లక్షణాలు కలిపిస్తే వెంటనే వైద్యసిబ్బందిని సంప్రదించాలని సూచిస్తున్నారు. ఈ నెలలో పనులు మరింత ముమ్మరం కానున్నాయి. ఈ క్రమంలో కూలీలు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సలహాలు ఇస్తున్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన బడుగుల లింగయ్య యాదవ్

*కేతేపల్లి, మే 3, (ప్రభాతవార్త):*

కేతేపల్లి మండలంలోని భీమవరం గ్రామంలో అనారోగ్య కారణాలతో మరణించిన ఎర్రబోయిన వీరమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మాజీ రాజ్యసభ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ ప్రగాఢ సానుభూతి తెలియజేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదే గ్రామానికి చెందిన మాదాను పాపయ్య అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వీరితో పాటు గ్రామ మాజీ సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిమ్ముట వెంకన్న యాదవ్, బిఆర్ఎస్ ఉపేందర్ యాదవ్, ఎర్రబోయిన నాగరాజు, ఎర్రబోయిన సతీష్, చిమ్ముట రవి, బోయ యాదయ్య, పజ్జూరి వేణు, చిన్న వీరయ్య, కళంచర్ల బిక్షం, పజ్జూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో 29 పోలింగ్‌కేంద్రాలు

*నడిగూడెం,మే03, (ప్రభాతవార్త :*

మండలంలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు పలు సార్లు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సౌకర్యాలను సమీక్షించారు. కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. విద్యుత్, త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించేలా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఓటర్లు స్లిప్పులను అన్ని గ్రామాల్లో పంపిణీ చేసినట్లు తహసిల్దార్ హేమమాలిని తెలిపారు. బీఎల్‌వోలందరూ ఇంటింటికి వెళ్ళి ఓటర్లకు హోల్ చిట్టీలను అందజేశారని అన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న హోంగార్డులు

*మునగాల (ప్రభాతవార్త):*



మునగాల మండల కేంద్రంలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఒకరిని ఆదరించి తల గుండు చేయించి బట్టలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అసలే వేసవి ఎండలు తీవ్రతకు అతని పడే బాధలు చూసి వారు చలించిపోయి నాయి బ్రాహ్మణ సహాయంతో సేవలందించారు. ఈ సాయం అందించిన వారిలో హోంగార్డులు శ్రీనివాస్, ఈశ్వర్, నాయి బ్రాహ్మణుడు నాగరాజు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలోగా అడిట్ అభ్యంతరాలపై నివేదికలు సమర్పించాలి

## -జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు

మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త

ఉపాధి హామీ పనుల నిర్వహణపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో చేపట్టిన సామాజిక తనిఖీల్లో గుర్తించిన అడిట్ అభ్యంతరాలపైనిర్ణీత సమయంలోగా అధారాలతో కూడిన వివరణ ఇవ్వాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2018-2019 నుండి 2023-2024 వరకు నిర్వహించిన సామాజిక తనిఖీల్లోభాగంగా నమోదైన పలు అడిట్ అభ్యంతరాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పలు అంశాలా పైగుర్తించిన అడిటర్ అభ్యంతరాలను మూడు నాలుగు రోజుల్లో అధారాలతో



కూడిన సమాధానం ఇవ్వాలని, అదే విధంగా అర్థికశాఖలకు సంబంధించిన రికవరీలపైవెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ గౌతమ్, డిఅర్‌డిఓ సాంకేతిక సహాయకులు వింధ్యారాణి, ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓ పద్మ, ఎపిఓ కళావతి, టిఎలు రాజేశ్వరి, రేణుక, పురుషోత్తం, పంచాయతీకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్‌నగర్‌లో తాళం వేసిన ఇంట్లో మూడున్నరతులాల బంగారం చోరీ

మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణ శివారులోని రవీందర్‌నగర్‌లో తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడి మూడున్నతులాల బంగారు అభరణాలు, 20వేల నగదు అపహరించకపోయినట్లు రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపారు. రవీంద ´ర్‌నగర్‌కు చెందిన గుంటక అంకయ్య సుత్తారిమేస్త్రీగా పనిచేస్తుంటాడు. శు క్రవారం తన భార్యతో కలిసి కుమా ర్తె ఇంటికి వెళ్లి వచ్చే సరికి గుర్తు తెలి యని దుండగులు బీరువా తాళాలు పగలగొట్టి అభరణాలు, నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నల్లగొండ క్లూస్ టీమ్‌కు సమాచారం అందించడంతో వారు సంఘటనాస్థలానికి చేరుకొని అదారాలు సేకరించినట్లు తెలిపారు.

# వేసవి ఉచిత క్రీడా శిక్ష శిభిరం ప్రారంభం

నూతనకల్,3మే,ప్రభాతవార్త:



జిల్లా క్రీడా ప్రాదికార సంస్థ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత శిక్షణ శిభిరాన్ని మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రారంభించినట్లు క్రీడల శిక్షకులు జలగం మల్లిఖార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏనుగుతల చంద్రయ్య, జెడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాద్యాయులు ఉచ్చాల ప్రసాద్‌లు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ క్రీడాకారులు గుండా వీరన్న, అనంతుల మధు, విజయ్, మనోజ్, సురేష్, మహేష్‌లతోపాటు 20మంది క్రీడాకారులు ,తదిరతరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుబంధ రంగాల ప్రోత్సాహంతో అదనపు ఆదాయం

## డాక్టర్ జె.సత్యనారాయణ

త్రిపురారం,3మే,ప్రభాతవార్త:

వ్యవసాయంతోపాటు పశుపోషణ లాంటి వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్స హించి అధిక అదనపు ఆదాయాన్ని పొందవచ్చని ఆచార్య జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డాక్టర్ సత్యనారాయణ అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులచే మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉచిత పశువైద్య శిభిరాఇన్న నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవడంతోపాటు వాటిని సంరక్షించుకుంటే సేంద్రీయ ఎరువులతోపాటు పాల ఉత్పత్తులను పొందవచ్చని అన్నారు. అనంతరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్ఎస్ఎస్ శిభిరం ద్వారా విద్యార్థులు వ్యవసాయ రంగానికి పాఠ్యాంశాలతో పాటు క్షేత్రస్థాయి అనుభవాలను నేర్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ఆర్థిక వ్యవస్థ పటిష్టానికి



దోహదపడే వ్యవసాయం ,పశుపోషణతోపాటు సేవా ధృక్పథం అలవర్చుకోవడం, పెరటి సాగు తదితర అంశాలపై వాలంటీర్లు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు డాక్టర్ సుమాలిని, మీనా, రంజిత, ప్రశాంత్, కంపసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ లింగయ్య, సీనియర్ సైంటిస్ట్ శ్రీధర్, తాజా మాజి సర్పంచ్ మద్దూరి శ్రీనివస్, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్

పెన్‌పహాడ్,3మే,ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రవి మాట్లాడుతూ వాహనదారులు నెంబర్ ప్లేట్లు కలిగి, డ్రైవింగ్ లైసెన్స్. అనుమతి పత్రాలు వెంట ఉంచుకోవాలని , పోలీసుల తనిఖీల్లో అడిగినప్పుడు వాటిని వధిగా చూపాలన్నారు. అనుమతులు , నెంబర్ ప్లేట్‌లు లేని 15 మోటార్ సైకిళ్లను పట్టుకుని తనిఖీ చేసి తిరిగి వాహనదారులకు అందించారు. యువత చెడు వ్యసనాలవైపు వెళ్లకుండా సరైన మార్గంలో నడవాలని ,పార్లమెంట్ ఎన్నిక ల్లో గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంఓల సిఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ పెరిక రవీరందర్, చివ్వె ంల ,ఆత్మకూర్ ఎస్, సూ ర్యాపే ట రూరల్ ఎస్ఐలు, సిపిఎఫ్ సిబ్బంది ,పోలీసులు ,తదితరులు పాల్గొన్నారు.






# మృతునికి కుటుంబానికి అర్ధికసాయం

మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం కాల్వపల్లిలో ఇటీవల మృతి చెందిన కోట సైదులు కుటుంబానికి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగఅధ్వర్యంలో రూ.6వేల అర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను అదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్, ప్రతాప్‌సింగ్, వీరేపల్లి రామకృష్ణ, సైదులుయాదవ్, జంగిలి లింగయ్య, డాక్టర్ దస్తగిరి, జెట్టి వెంకటయ్య, ఉగ్గిడి అంజయ్యయాదవ్, బయ్యం నగేష్, బడేటి నాగరాజుయాదవ్, దార చింటూ, ఇస్లావత్ కృష్ణ, తలకొప్పుల ప్రశాంత్, కోట సోమయ్యతదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రయాణికులకు ఉచితంగా బహుమతులు

మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త




మిర్యాలగూడ డిపో నుండి విజయవాడకు ప్రయాణించే మహిళలకు బహుమతులు అందజేయనున్నట్లు అర్టీసిడిఎం పాల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు వారీగా ఓఅర్‌ను పెంచేందుకు జివిమాల్ సౌజన్యంతో బహుమతుల స్కీమ్ పెట్టినట్లు పేర్కొన్నారు. మిర్యాలగూడ నుండి డీలక్స్ బస్సులో ప్రయాణించే మహిళలు టిక్కెట్ వెనుకాల అడ్రస్ రాసి డ్రా బాక్స్‌లో వేయాలని కోరారు. 15 రోజులకు ఒక్కసారి డ్రాలో గెలిచిన వారికి చీరలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అర్టీసి సిబ్బంది తదితరులున్నారు.

# కెఎన్ఎం కళాశాలలో బ్యాలెట్ ఓట్లు

మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు కెఎన్ఎం కళాశాలలో ఏర్పాటు చేసినట్లు అర్డీఓ శ్రీనివాస్‌రావు తెలిపారు. కళాశాలలో బ్యాలెట్ ఓట్ల కేంద్రంలో వసతులను శుక్రవారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వినియోగించుకునేందుకు ఓటర్లు ఈనెల 8 వరకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఓట్లను వినియోగించుకోవాలన్నారు. అయన వెంటతహశీల్దార్ హరిబాబులున్నారు.



# అనధికారిక వెంచర్లపై సమగ్ర విచారణకు ఆదేశించిన కలెక్టర్

రంగంలోకి దిగిన డివిజనల్ పంచాయతీ అధికారి బి.శ్రీకాంత్ రెడ్డి

డెవలప్మెంట్ పనులను తొలగించాల్సిందే

క్షేత్రస్థాయిలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు




**గుండాల ప్రభాతవార్త:** నిబంధనల విరుద్ధంగా అనధికారిక వెంచర్లు నిర్వహించడంతోపాటు అమాయక లబ్ధిదారులకు కుచ్చుటోపి పెడితే బాధ్యులపై చర్యలు తప్పవని భువనగిరి డివిజన్ పంచాయతీ అధికారి బి.శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. ఫామ్ ల్యాండ్ ముసుగులో కొనసాగుతున్న నయా దందా.. అధికారులు ఏర్పాటు చేసిన నిషేధ ఆజ్ఞల బోర్డులు ధ్వంసం.. అనే శీర్షికతో శుక్రవారం వార్తలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించారు. క్షేత్రస్థాయిలో సమగ్రమైన నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి డివిజనల్ పంచాయతీ అధికారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫామ్ లాండ్స్ ముసుగులో అనధికారిక వెంచర్లు నిర్వహించడమే కాకుండా వినియోగదారులకు కుచ్చుటోపి పెడుతూ ప్రభుత్వ నిబంధనలను విస్మరిస్తూ రిజిస్ట్రేషన్‌లో పేర్కొన్న హద్దులను ధ్వంసం చేయడంతో పాటు సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు బోర్డులు తిప్పేసిన సంఘటనలపై సమగ్ర వివరాలతో వార్త ప్రత్యేక కథనంతో వెలుగులోకి తెచ్చిన అవకతవకలు అధికార యంత్రంగాన్నే కుదిపేసింది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా మండలంలోని మరిపడిగ గ్రామాల్లో నిర్వహిస్తున్న అనధికారిక వెంచర్ల నిర్వహణపై క్షేత్రస్థాయి నివేదికలను సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం డివిజన్ పంచాయతీ అధికారి బి.శ్రీకాంత్ రెడ్డి గుండాల మండలం మరిపడగ గ్రామాన్ని సందర్శించారు. ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను తక్షణమే నిలిపివేయాలని, అందులో అభివృద్ధి పనులు చేస్తున్న సిబ్బందికి హెచ్చరికలు జారీ చేయడంతో పాటు అందులో ఏర్పాటు చేసిన జెండాలను తొలగించడంతో పాటు ఇతర అభివృద్ధి పనులను పూర్తిగా తొలగించాలని స్థానిక పంచాయతీ కార్యదర్శిని డిఎల్పిఓ ఆదేశించారు. ఫామ్ లాండ్ ముసుగులో దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా నాలా కన్వర్షన్ పేరుతో నయా దందకు తెర లేపుతూ. నిషేధ ఆజ్ఞలు పేర్కొన్న బోర్డులను సైతం ధ్వంసం చేయడంతో పాటు ఏకంగా వెంచర్ల నిర్వహణ పేరుతో ఏర్పాటు చేసిన బోర్డులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు తిప్పేస్తున్న వ్యవహారాలపై డివిజన్ పంచాయతీ అధికారి తీవ్రంగా స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చెందాల్సిన ఆదాయానికి గండి కొట్టడం పాటు మరోవైపు ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు పామ్ ల్యాండ్ ముసుగులో వెంచర్లు నిర్వహిస్తున్న వ్యవహారాలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని, క్షేత్రస్తాయిలోని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. వాస్తవంగా వెంచర్లు నిర్వహించే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నుంచి అనుమతి పత్రాలు పొందిన తర్వాతనే ప్లాట్ల క్రయవిక్రయాలను నిర్వహించుకోవాలన్నారు. ఫామ్ లాండ్స్ ముసుగులో కొనుగోలు చేసిన వ్యవసాయ భూములను వ్యవసాయ యేతర భూములుగా మార్చుకొని తొలుత గుంటలుగా రిజిస్ట్రేషన్ చేస్తూ తదుపరి సదరు భూమికి నాలా కన్వర్షన్ పొంది గజాలుగా మార్చుకొని దర్జాగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్లాట్లుగా అమ్ముతూ అమాయక ప్రజలకు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు అంటగడితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎల్పిఓ హెచ్చరించారు. మరిపడగ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించే వ్యాపారి ప్లాట్లను విక్రయించే సమయంలో చూపించిన హద్దులు, లేఅవుట్ల వివరాలు లేకుండా చెడిపి వేయడమే కాకుండా ఏకంగా రహదారులనే మార్చేసే ప్రయత్నం చేస్తున్నా సంఘటనపై డిఎల్‌పిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకొని ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ రిజిస్ట్రేషన్ శాఖలో కొనసాగుతున్న అక్రమ పట్టాల మార్పిడిపై సమగ్రమైన నివేదికను తయారుచేసి జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్‌కు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మరిపడగ గ్రామంలో ఫామ్ లాండ్స్ ముసుగులో నిర్వహించే వెంచర్ వద్ద నిషేధ ఆజ్ఞలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండలంలోని వెల్మజాల, అనంతారం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫామ్ లాండ్స్ వెంచర్లను డిఎల్పిఓ పరిశీలించారు. ఆయన వెంట ఈఓఆర్‌డి జి.ధనంజయ, పంచాయతీ కార్యదర్శులు రమేష్, రాజు, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

**ఎన్నికల విధుల్లో అధికారులు, పోలీస్ సిబ్బంది**

**అప్రమత్తంగా ఉండాలి**

**అధికారుల సమావేశంలో పరిశీలకుల సూచన**



**ప్రభాతవార్త సూర్యాపేట:** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక ఫోకస్ ఉంచాలి. పోలీస్ ఫోర్సును పెంచాలి. విదుల్లో ఉన్న సిబ్బంది, కమ్యూనికేషన్ వ్యవస్థ మధ్య సమన్వయము ఎంతో ముఖ్యం, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, విధుల నిర్వహణలో అధికారులు, పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలీస్ పరిశీలకులు అమోఘ జీవన్ గోవాకర్, జనరల్ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్‌రావు అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహనలో భాగంగా పోలీస్ బందోబస్తు, యాక్షన్ ప్లాన్ అమల్లో భాగంగా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు అదికారులకు సూచనలు చేవారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద, కేంద్రాల వద్ద ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎం స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించామన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో నిఘా పెంచామన్నారు. అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుల్లో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టలను ఏర్పాటు చేసి ఎన్నికల సమయంలో అక్రమ రవాణా, నగదు, మధ్యం విలువైన ఆభరణాలను సీజ్ చేయటం కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణపై పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద, ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద ఆర్మీ సిబ్బంది విధుల్లో ఉంటారని ఎస్పీ తెలిపారు. కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రికి, విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రక్షణ కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్ మీనా, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించాలి

ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్



**భువనగిరి ప్రభాతవార్త:** పోలింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, నివేదికలను సకాలంలో పంపాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన 400 మంది మైక్రో అబ్జర్వర్ల అవగాహన(వీరంతా బ్యాంక్, ఎల్ఐసీ, పబ్లిక్ సెక్టార్స్ తదితర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన సిబ్బంది) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ.. పారదర్శకంగా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నడిచేలా మైక్రో అబ్జర్వర్లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని, అనెగ్జర్ -28 ప్రకారం 18 అంశాలకు చెందిన వాటిపై ఎప్పటికప్పుడు నివేదికలు జనరల్ అబ్జర్వర్‌కు నేరుగా పంపాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని, పోలింగ్ రోజు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధి విధానాలు అమలు అవుతున్నాయా లేదా పరిశీలించాలని, మాక్ పోల్, ఈవీఎం యంత్రాల సీల్, అభ్యర్థికి సంబంధించిన పోలింగ్ ఏజెంట్ల వివరాలు, 17-ఏ రిజిస్టర్ నిర్వహణ, పోల్ పూర్తి అయ్యేంత వరకు జరిగే ప్రక్రియపై నివేదికలు ఇవ్వాలని, ఎన్నికల నిర్వహణలో అవకతవకలు జరిగితే జనరల్ అబ్జర్వర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కడారి నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి అవగాహన కల్పించారు.



# ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

రిటర్నింగ్ అధికారి హనుమంతు కే.జెండగే




**భువనగిరి ప్రభాతవార్త:** భువనగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని భువనగిరి, ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే తెలిపారు. భువనగిరి పార్లమెంటుకు సంబంధించి 39 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు అదనపు బ్యాలెట్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా శుక్రవారం కలెక్టరేటు కార్యాలయంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ కార్యక్రమం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. భువనగిరి అసెంబ్లీ సెగ్మెంటుకు అదనంగా 642 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగింది. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆరోరా అసెంబ్లీ సెగెన్మెంటుకు సంబంధించి అదనంగా 772 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగింది. ఆలేరులోని ఇండోర్ స్టేడియంలో భద్రపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం

## - ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను

నేరేడుచర్లటౌన్ మే 3 ప్రభాతవార్త

ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీనుఅన్నారు. శుక్రవారం ఏఐవైఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్లలో ఆ సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న ఉద్యో గాలను తొలగించిందన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో 2 కోట్ల ఉద్యోగాలు నింపాల్సి ఉండగా కేవలం 60 లక్షల ఉదో ్యగాలు మాత్రమే కల్పించి యువతను నిరుద్యోగులను పెద్ద ఎత్తున మోసం



చేసిందన్నారు. అలాంటి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన బాధ్యత మనమీదఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సురేంద్రచారి, చిలకరాజు జయంత్, మచ్చ వరుణ్, రాకేష్, యూనిస్, పుల్లయ్య, సైదాచారి, లక్ష్మయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ మే 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహా లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం బాలబోగ o, తీర్ధ ప్రసాదగోష్టి, యాగశాలలో హోమం కార్యక్రమం, మహాపూర్ణాహుతి, నవకలశ స్థాపన, అభిషేకము జరిపారు. అదేవిధంగా ప్రతి శు క్రవారం నిర్వహించే గోపూజ కార్య క్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళ శ్రీపుష్పయా గం, ద్వాదశ సేవలు, సప్తవర్ణము, ధ్వజపట ఉద్వాసన, మంగళశాసనము, తీర్ధప్రసాద గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు ముడుంబై పవన్‌కువ ారాచార్యులు, ముడుంబై శ్రీనివాసాచార్యులు, ముడుంబై లక్ష్మీనర్సి ంహాచా ర్యులు, ముడుంబై మధుసూదనాచార్యులు, లక్ష్మీనా ారాయణచారు ్యలు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,



ముడుంబై మనోహరాచార్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్ష o, యరగాని నరసింహారావు, యరగాని గురవ య్య, బత్తిని వీరబాబు, ప్రార్ధనబోయిన గంగయ్య, వేముల నరసింహారావు, మేరీగ కవిత, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మే 3 ప్రభాతవార్త



ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల తనిఖీ

నూతనకల్,3మే,ప్రభాతవార్త:

ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఎన్నికల సిబ్బందికి,ఓటర్లకు ఏర్పాటు చేసే మౌలిక సదుపాయాల ఏర్పాట్లను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని వసతులను ఎంపిడివో సునీత శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు చలువ పందిళ్ల ఏర్పాటుకై పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపివో శశికళ, పంచాయతీ కార్యదర్శి శర్మ,కారోబార్ శంబయనయ, పంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.

# నిర్ధేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

## ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

త్రిపురారం,3మే,ప్రభాతవార్త:



విద్యార్థులు విద్యార్థి దశలోనే నిర్ధేశిత లక్ష్యాలను ఎంచుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో వాటిని సాధించేందుకు కృషి చేయాలని నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు.2023-24 విద్యాసంవత్సరం సంబంధించి ఇటీవల ప్రకటించిన 10వ తరగతి వార్షిక ఫలితాలలో మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 10/10 జిపిఏ సాధించడం పట్ల హర్షం వ్యక్తంచేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపల్ కందిమళ్ల దామోదర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు మెరుగు మహేష్, వెంకట్, పరమేశ్వరచారి, నరేష్, అహ్మద్, సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 5న టిడిపి సర్వసభ్య సమావేశం

నేరేడుచర్లటౌన్ మే 3 ప్రభాతవార్త



ఈనెల 5న నేరేడుచర్లలో టిడిపి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, కార్యదర్శి పచ్చిపాల వెంకన్నలుపిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణంలో ఉదయం 10గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని గ్రామ కమిటీలు, అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై కీలక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

మేళ్లచెరువు మే 3 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు, శ్రీదుర్గా శ్రీలలితా సహస్రనామ అర్చనలు, హారతులు,గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమే త శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, మహాలక్ష్మి సహస్రనామ కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు వైభవంగాజరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భాను కిరణ్‌శర్మ, నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వరప్రసా దాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పివో, ఏపివోలకు రెండవ విడత శిక్షణ

హుజూర్‌నగర్‌టౌన్ మే 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఎంపి ఎన్నికల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బ ంది పివో, ఏపివోలకు రెండవ విడత శిక్షణ కార్యక్రమం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఇందులో మొత్తం 358 పివో, ఏపివోలకు గాను 354 మంది హాజరు కావడం జరిగింది. ఈ సం దర్భంగా మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఎన్నికల నిర్వహణ సమయంలో ఈవిఎం, వివి పా ్యట్ల వినియోగం, ఎన్నికల సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వీడియోల ద్వారా ప్రదర్శించి శిక్షణ అందించారు. అలాగే శుక్రవారం నుంచి శనివారం వరకు నిర్వహించే హోం ఓటింగ్ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 10 రూట్లలో 232 మంది హోం ఓటర్లు ఉండగా అందులో 194 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని హుజూర్‌నగర్ అసెంబ్లీ సహాయ ఎన్నికల అధికారి,ఆర్డీవో వి.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.నాగార్జునరెడ్డి, డిప్యూటి తహసిల్దార్ కమలాకర్, ఎన్నికల శిక్షకులు, ఎన్నికల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి అప్పగించిన కొండమల్లేపల్లి పోలీసులు

*కొండమల్లేపల్లి, మే 3 (ప్రభాతవార్త):*

ఏప్రిల్ 25వ తేదీ నాడు దుందిగళ్ళ వెంకటేశ్వర్లు ఉదయం 8గంటలకు దేవరకొండ వెళ్లుటకు మల్లేపల్లి సెంటర్లో బస్సు ఎక్కుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఆ విషయం తను పోలీస్‌స్టేషన్‌లోకు వచ్చి దరఖాస్తు ఇవ్వగా తన సెల్‌ఫోన్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కొత్తగా తీసుకవచ్చిన సీఈఐఆర్ అనే యాప్‌లో నమోదు చేసి అట్టి సెల్‌ఫోన్ వాడుతున్న వారి వద్ద నుండి రికవరీ చేసి బాధితుడికి మే 3వ తేదీన శుక్రవారం పోలీసులు అప్పగించారు. అదేవిధంగా డిసెంబర్ 4వ తేదీన దీరవాత్ భారతిబాయ్ అనే టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగిని మల్లేపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో డ్యూటీలో ఉండగా తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నది. తన సెల్‌ఫోన్ రికవరీ చేసి మే 3వ తేదీన శుక్రవారం బాధితురాలు మిర్యాలగూడ ట్రాన్స్‌ఫర్ కావడంతో ఆమె కోరిక మేరకు తన బంధువు



పాతులవత్ రవి అప్పగించామని పోలీసులు తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సుమారు 40కిపైగా సెల్‌ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అప్పగించామని పోలీసులు తెలిపారు.

# తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జీగా పర్వీన్ కౌసర్

*తుంగతుర్తి, మే 3 (ప్రభాతవార్త):*

తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జీగా పర్వీన్ కౌసర్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో పనిచేస్తూ బదిలీపై తుంగతుర్తికి వచ్చారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెకు ఘన స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు రమావత్ పుల్‌సింగ్‌నాయక్, జాయింట్ సెక్రటరీ మల్లపాక రవికుమార్, కోశాధికారి బానోతు ప్రతాప్, కార్యవర్గ సభ్యులు వంగాల నాగరాజు, అనిల్‌కుమార్,



వీరితో పాటు న్యాయ వాదులు జిల్లా కుమారస్వామి, కారింగుల వెంకటేశ్వర్లు, కుంభం రణదీర్, హరి, చరణ్, జిలకర చంద్రమౌళి, బానోతు సతీష్, రాజారాం, పులిచర్ల శ్రీనివాస్, ఒరు్ స రాజు, నక్కల సురేందర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్ శ్రీలత, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నమూనా సర్వే సంస్థ ఆధ్వర్యంలో దిగుబడి అంచనా

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాష్ట్రంలో వివిధ పంటల దిగుబడి అంచనా వేయటానికి ఖరీఫ్, రబీ సీజన్‌లో ఎంపిక చేసిన గ్రామాలలో పంటకోత ప్రయోగాలు రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వమించారు. 5.5 మీటర్లలో పంట కోసి వచ్చిన పంటను తూకం వేసి దిగుబడి నుంచి అంచనా వేశారు. ఈ ప్రయోగాలను రాష్ట్ర, జాతీయ గణాంక శాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. అలాగే రైతులకు ప్రయోజనం చేకూర్చే విధానాలు పథకాలను రూపొందించడానికి ప్రభుత్వానికి ఇది ఉపయోగపడేలా ఉంటుందన్నారు. ప్రభుత్వానికి, ఏరకం విత్తనం ఉపయోగిస్తున్నారు, ఎకరానికి ఎంత పరిమాణంలో ఉపయోగిస్తున్నారు, ఏ రకమైన ఎరువులు, పురుగుమదులు యెంత మోతాదులో వస్తున్నాలో రైతులను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మక్కపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న రైతు శిలం గోపాల్ రెడ్డి పొలంలో ఈ పంట కొత్త ప్రయోగం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ నమూనా సర్వే సంస్థ గణాంకాల అధికారి, ఏఈఓ ప్రిణీత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లూరులో మృతి చెందిన కుటుంబానికి ప్రజా సేవా సమితి సాయం

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండలం చల్లూరులో గుంటి బాలమ్మ మృతి చెందగా శుక్రవారం ప్రజా సేవా సమితి అధ్యక్షుడు మాటూరు శ్రీనివాస్ గౌడ్, సేవ సమితి సభ్యులు, గ్రామ పెద్దలు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. సేవ సమితి నుండి వారికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ.. గ్రామంలో సేవ సమితి కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం సేవ సమితి ముందుంటుందని, అందుకోసం తాము గ్రామానికి అన్ని విధాలుగా సేవ చేయుటకు గత 3 సంవత్సరాల కాలం నుండి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజా సేవా సమితి సేవల పట్ల అన్ని పార్టీల నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత

*వలిగొండ (ప్రభాతవార్త):*

మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన మొగిలిపాక పెంటమ్మ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం పైళ్ల సత్యనారాయణ రెడ్డి రమణమ్మల జ్ఞాపకార్థం కుమారుడు కోడల్లు పైళ్ల వెంకట్ రెడ్డి శాలిని దంపతులు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, మంబోజు పరిపూర్ణచారి, మొగిలిపాక ఎల్లస్వామి, పొలెపల్లి బాలకృష్ణ, ఎండీ.జాంగీర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి వార్త



తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# కొండమల్లేపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, మే 3 (ప్రభాతవార్త):*



కొండమల్లేపల్లి పరిసర ప్రాంత ప్రజలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కొండమల్లేపల్లి పరిసర ప్రాంతంలోని పలు చోట్ల 45డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదు కావడం వలన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. అధిక ఉష్ణోగ్రత ఉండడం వల్ల ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లి వచ్చిన తరువాత అలసటగా అనిపించడం, శరీరం వేడి కావడం తలనొప్పి, వాంతులు విరేచనాలు వంటి లక్షణాలు పానీయాలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులకు వెళ్లే వారు ఉదయమే వెళ్లి త్వరగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. తప్పనిసరి అయితే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు రాకుండా ఉండాలని కోరారు.

# తాడిచెట్టు పైనుండి జారిపడ్డ వ్యక్తికి తీవ్ర గాయాలు

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన బొడిగె అంజయ్య శుక్రవారం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి జారిపడగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆయనను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని నందనం ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు ప్రభుత్వాన్ని కోరారు.

# గొలనుకొండలో దొంగతనం

*ఆలేరు (ప్రభాతవార్త):*

ఆలేరు మండలం గొలనుకొండలో గురువారం అర్ధరాత్రి దాటాక ఆలకుంట్ల నర్సయ్య ఇంట్లో దొంగతనం జరిగింది. నర్సయ్య, ఎల్లమ్మ దంపతులు గురువారం రాత్రి ఇంటి మేడపైన నిద్రపోయారు. అర్ధరాత్రి దాటాక గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో చొరబడ్డారు. మూడు తులాల బంగారు పుస్తెల తాడు, 50 తులాల వెండి నగలు, రూ.15 నగదు ఎత్తుకెళ్లారు. శుక్రవారం వేకువ జామున నిద్రలేచిన నర్సయ్య దంపతులు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన విషయమై కేసు నమోదు చేశామని ఎస్సై జి.వెంకటశ్రీను చెప్పారు.

# దత్త భక్తుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

*కేసముద్రం, మే 3, (ప్రభాతవార్త)*

దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్, దత్త భక్తుల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ సెంటర్‌లో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేసారు. బాటసారులకు చల్లటి మజ్జిగ అందించి చలివేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వేసవిలో మండుటెండల దృష్ట్యా తమ సేవా కార్యక్రమాలలో భాగంగా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజ్జాల ప్రభాకర్, తేరాల సమ్మయ్య, మంచన శంకర్‌రావు, లింకలపల్లి నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, లింగమూర్తి, ఉప్పుల ఏకాంతం, కృష్ణమూర్తి, శంకర్, వంశీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.